www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
శుక్రవారం 9, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 193 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# కబ్జా చేస్తే వదలం



వివరాలు 2లో

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్

హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.



# ఆపరేషన్ సింధూర్ ఆరంభమే



ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు.

- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు



వివరాలు 2లో



8

# జమ్ము టార్గెట్‌గా పాకిస్థాన్ డ్రోన్ దాడులు




# అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

109 దేశాల నుంచి కంటెస్టెంట్‌ల రాక

వార్త 6లో

# కన్నెత్తి చూడాలంటే వణుకు పుట్టాలి

- భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే
- దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం
- ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ర్యాలీలో సిఎం రేవంత్


8లో






ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు.

వార్త 2లో



# పేదలకు ఉచిత వైద్యం

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు

ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని, ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఆరంభమే

## ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం

## అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడించిన రాజ్‌నాథ్

## దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి

## సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు– పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు. ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు–వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ ÷–టసైక్స్ట్రల్లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.



# పేదలకు ఉచిత వైద్యం

## వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు

## ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన

## పాల్గొన్న నలుగురు మంత్రులు



**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని, ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి







విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు– ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు– ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైె విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు– చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ– వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ–వర్ సెంటర్ ఏర్పాటు– చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు– చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు– చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు– చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటు–లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు–లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కబ్జా చేస్తే వదలం

## హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే

## చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు

## హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు–కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ–ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు– ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు– పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.





# ఐకెపి కేంద్రాలలో రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు మల్లు నాగార్జునరెడ్డి, దండవెంకటరెడ్డి



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట కలెక్టరేట్ ఐకెపి కేంద్రాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘంజిల్లాఅధ్యక్షకార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి, దండ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి కేంద్రాలు ప్రారంభమై రెండు నెలలు అయినప్పటికీ ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ఐకెపికేంద్రాలలో బస్తాల, లారీల కొరత మూలంగా కొనుగోలుకు తీవ్ర జాప్యం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట అయిన ధాన్యం మిల్లుల వద్ద దింపుకుని సందర్భంగా బాగా ఆలస్యం అవుతుందన్నారు. ఐకెపి కేంద్రాలకు మూడు, నాలుగు రోజులకు లారీలు వస్తున్నాయన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల ద్వారా అమ్ముకున్న వరి ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు. తరుగు పేరుతో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కోతవిధించడాన్ని ఉపసమరించుకోవాలన్నారు. ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండాకొనుగోలుచేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందాలాల్ పవర్ కు సమర్పించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, దేవరం వెంకటరెడ్డి,కొప్పుల రజిత, మేదర మెట్ల వెంకటేశ్వరరావు, పళ్ళ సుదర్శన్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రామిరెడ్డి, దుగ్గి బ్రహ్మం, షేక్ సైదా,నాయకులు బుర్రి శ్రీరాములు, స్టాలిన్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, రెడ్డి మోహన్ రెడ్డి, వల్లపు దాసు సాయికుమార్, గుంజ వెంకటేశ్వర్లు, దండ శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, సుందరి వీర రాఘవయ్య, వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పై ఐ వి ఓ ఆధ్వర్యంలో సంబరాలు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

పాకిస్తాన్ లో ఉగ్రవాదులను తుది ముట్టించేందుకు భారత దేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. గురువారం కోదాడ పట్టణంలోని ఐ వి ఓ రోడ్డులో గల 100 అడుగుల జాతీయ జెండా వద్ద దేశ మాజీ సైనికులు, ఐ వి ఓ సభ్యులు భారత్ మాతాకీ జై, జై భారత్, జై హింద్, జై జవాన్, జై కిసాన్ అంటు జాతీయ జెండాలు చేతపట్టి నినాదాలు చేశారు. ఐవివో సూర్యపేట జిల్లా అధ్యక్షులు నేషనల్ పిల్లర్ వెటరన్ డాక్టర్ గుండా మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆడపడుచుల సింధూరన్ని తుడిచిన ముష్కరులకు భారత జవాన్లు తగిన బుద్ధి చెప్పారని ఉగ్రవాదుల స్థావరాలపై నిప్పుల వర్షం కురిపించి 80 మందికి పైగా ఉగ్రవాదులను తుదిముట్టించిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటరన్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ కె.వెంకన్న ,పాట్రన్ జగిని ప్రసాద్, డిస్ట్రిక్ట్ అడ్వైజర్ సామినేని రమేష్ ,జిల్లా యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ అడమ్ సేకు శ్రీనివాస రావు, డిస్ట్రిక్ట్ సెక్రటరీ జి.నవీన్ బెలిదె భరత్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ (వెస్ట్), షేక్ రహీమ్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ , ఐ వి వో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..........

# సైబర్ నేరాల పట్ల ప్రమాదంగా ఉండాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

చేర్యాల మండలంలో గల వేచరేణి గ్రామంలోనిదేశాయి బీడీ కంపెనీ వద్ద మహిళా చట్టాలపై గ్రామానికి వెళ్లి వారు ఉన్న ప్రదేశం వద్ద అవగాహన కలిపించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు. ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ఎవరికీతెలుపవద్దు. చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలి.ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి.మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు.ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి.కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేచరేణి బీడీ కంపెనీవద్దప్రజలకుమహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది.సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దుఅని సూచించారు.పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు




పంపవద్దని సూచించారు.రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది. జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే దయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలనిఅన్నారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం,హెడ్ కానిస్టేబుల్ సదయ్య,మహిళ కానిస్టేబుళ్లు,ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏనుమాముల మార్కెట్ మిర్చి వ్యర్థాలు పొగమంటలతో రోగాల బారిన పడుతున్న స్థానికులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ గ్రైన్ మార్కెట్ నుండి ఎన్టీఆర్ నగర్ పరిధిలో ఉన్న మిర్చి కల్లాలు మిర్చి తుడుమలు బయట వేసి కాల పెడుతున్నారని, ఆ పొగకు చుట్టుపక్కల గ్రామాలు ఎన్టీఆర్ నగర, సుందరయ్య నగర్,బాలాజీ నగర్,దేశాయిపెట్,కాశీబుగ్గ,కోటి లింగాలు,క్రిస్టియన్ కాలని,లకు వ్యాపించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు అనారోగ్యానికి గురవుతున్నారు.పొగ, మంటలు చెలరేగడంతో ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ 14 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ కి సమాచారం అందించిన వెంటనే స్పందించి ఏనుమాముల సిఐ కి ఫైరింగ్ స్టేషన్ వారికి ఈ విషయాన్ని తెలియజేసారన్నారు.. వెంటనే పోలీస్ సిబ్బంది ఫైరింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి మంటలో ఆర్పే ప్రయత్నం చేశారని. అయినా మంటలు చల్లారకపోవడంతో ఫైరింగ్ సిబ్బంది జెసిబి డోజర్ లు వస్తనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేయగా వెంటనే స్పందించిన పోలీసు సిబ్బంది జెసిబి తెప్పించి మంటలను ఆర్పినారన్నారు..ఈ ప్రమాదాన్ని ఉద్దేశించి స్థానికులు మాట్లాడుతూ మార్కెట్ పనులకు వెళ్లి కూలి పని చేసుకుంటూ రెక్కడితే డొక్కాడని పరిస్థితులలో ఇక్కడ జనాలు నివసిస్తున్నారని పొద్దంతా కష్టపడి ఇంటికి వచ్చి కంటి నిండా నిద్ర పోదామంటే మిర్చి తొడిమలు కాళ్ళ పెడితే రాత్రంతా దగ్గుకుంటూ నిద్రపోని పరిస్థితులు ఉన్నాయని, ఈ విధంగానే గతంలో కూడా ఎన్నోసార్లు చెప్పినా కూడా వ్యాపారస్తుల పద్ధతి మారడం లేదని దీనివల్ల వృద్ధులు చిన్నపిల్లలకు శ్వాస సంబంధిత సమస్యలు వస్తున్నాయని, మిర్చి కల్లాల యజమానులు వ్యాపారవేత్తలు మిర్చి కల్లాలు తొడిమలను కాలబెట్టి వెళు తున్నారని ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతె మార్కెట్ ముందు నిరాహార దీక్ష చేస్తామని స్థానికులు హెచ్చరించారు.కార్యక్రమం లో స్థానికులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పేదల ఆకాంక్షలకు అండగా కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పేదల చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నిధుల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న చౌదరిగారి కృష్ణవేణికి రూ.49,000, వెలుగలా పుష్పమ్మ, ఈరప్ప పంచల్, పల్లపు రేణుకలకు తలపుగా తలసరి రూ.60,000 చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు , పలు వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించిన ఆయన, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "సిఎంఆర్ఎఫ్ పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా నిలుస్తోంది. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఇచ్చే నిధులు ఎంతో





ఉపయోగపడుతున్నాయి," అని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు పోటీగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతోందని చెప్పారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వైద్యం కోసం %లూజ% (లెటర్ ఆఫ్ క్రెడిట్) విధానాన్ని అమలు చేస్తోందని, దీని వల్ల వైద్యంలో నాణ్యత పెరుగుతోందన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనిఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయడంతో నిన్నటి రోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూన్న బుదవారంఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు,ఘన్పూర్40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చోప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# ముగిసిన వీర్లపాలెం రామాలయం ద్వితీయ పుష్కర బ్రహ్మోత్సవాలు

## మహా అన్నదానం

**మిర్యాలగూడ /దామరచర్ల, మే 8 అక్షిత ప్రతినిధి :**

మండలంలోని వీర్లపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ద్వితీయ పుష్కర బ్రహ్మోత్సవాలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల మూడు నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో చివరి రోజున మహా పూర్ణాహుతి, ఆలయ రాజ గోపురముల మహా కుంభ సంప్రోక్షణ, సత్తా వర్ణ ప్రదక్షణ మంగళ శాసనాల కార్యక్రమాన్ని పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు అలహరి శేషాచార్యులు, రాఘవాచార్యులు, పవన్ కుమారాచార్యులు, రఘునాథచార్యులు, మాజీ సర్పంచులు చల్లా అంజిరెడ్డి, ఆంగోతు పర్యానాయక్, నేనావత్ కోట నాయక్, సింగిల్ విండో చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాగనాయక్, పాతులోతు బాలు నాయక్, మల్ రెడ్డి కోటిరెడ్డి, రమావత్ శ్రీను నాయక్, లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్న యాదవ్, మామిడి మల్లయ్య యాదవ్, గడ్డం నాగరాజు యాదవ్, కేశబోయిన నాగరాజు, కొమ్ము మహేష్, నన్నెబోయిన బాలయ్య, యాతం మహేష్ పాల్గొన్నారు.





www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ఫాసిజంపై సాధించిన విజయం

**మే 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఫాసింజపై సాధించిన విజయం ఎనభయ్యవ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్నారు. 1945వ సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున సోషలిస్టు రష్యాకు చెందిన రెడార్మీ హిట్లర్ ఫాసిస్టు మూకలను నిర్ణయాత్మకంగా ఓడించి బెర్లిన్‌లోని రీచ్‌స్టాగ్ (జర్మనీ పార్లమెంట్ భవనం)పై ఎర్రజెండాను ఎగురవేశాయి. జాత్యహంకారంతో యావత్ ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోవాలని మొదలుపెట్టిన యుద్ధంలో అనివార్యంగా ఓటమిని చవిచూడనున్నానని ముందుగానే గ్రహించిన నాజీ హిట్లర్ ఏప్రిల్ 30న ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులలో ఫాసిజంపై సాధించిన విజయానికి అత్యంత ప్రాముఖ్యత ఏర్పడింది. 1920వ దశకంలో నెలకొన్న తీవ్ర ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి, రాజ్యాధికారంపై ఆధిపత్యం నిలబెట్టుకోవడానికి పాలక శక్తులు ఫాసిజాన్ని ఆశ్రయించాయి.**



ప్రపంచవ్యాపంగా అనేక దేశాలలో కార్మికవర్గ పోరాటాలు వెల్లువెత్తి, కమ్యూనిస్టు ఉద్యమాలు ఉధృతంగా పెరుగుతూ వచ్చిన దశాబ్దాల కాలం అది. రష్యాలో 1917లో మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం విజయవంతం కావడం, సమాజంలో అన్ని రకాల దోపిడీలను నిర్మూలించడంలో గొప్ప ముందంజ వేయడం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ప్రజానీకానికి స్ఫూర్తినిచ్చింది. అధికారం కోల్పోయిన పాత పాలక వర్గాలు రెచ్చగొట్టిన అంతర్యుద్ధాన్ని, చుట్టుముట్టిన సామ్రాజవాద శక్తులను నవజాత రష్యన్ సోషలిస్టు సమాజం విజయవంతంగా ఎదుర్కొని అధిగమించిన తీరును ప్రత్యక్షంగా గమనించారు. ఈ పరిణామాలతో స్ఫూర్తి పొందిన జర్మనీ, హంగేరీ దేశాలలోని కార్మికవర్గం ఆయా దేశాల్లోని పాలక వర్గాలను అధికారం నుండి కూలదోయడానికి ప్రయత్నించింది. వివిధ కారణాల రీత్యా ఈ తిరుగుబాట్లు విఫలం అయ్యాయి. కానీ పాలక బూర్జువా వర్గం ఈ పరిణామాలతో అప్రమత్తం అయ్యింది. ఆర్థిక సంక్షోభ కాలంలో కార్మిక వర్గానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీలు అధికారం చేజిక్కించుకోకుండా చూడడానికి పాలక శక్తులు రకరకాల ఫాసిస్టు ఎత్తుగడలను అవలంభించాయి. ఇటలీలో ముస్సోలినీ, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో హిరోహితోలు ఫాసిస్టు శక్తులకు ప్రాతినిధ్యం వహించారు. ఆయా దేశాల్లో ఫాసిజం తలెత్తడానికి దేశీయ బూర్జువా వర్గంతో పాటు ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్ వంటి పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం కూడా ఎంతగానో తోడ్పడింది. ఫోర్ట్, రాక్‌ఫెల్లర్, కోకోకోలా వంటి బడా పారిశ్రామిక సంస్థలు ఫాసిజం అభివృద్ధి చెందడానికి బహిరంగంగానే తోడ్పాటునిచ్చాయి. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే ఫాసిజం అంటే 'కార్మికవర్గ విప్లవాలకు బెదిరి ఫైనాన్స్ పెట్టుబడి బాహాటంగా ఉగ్రవాద నియంతృత్వానికి పాల్పడడం' అని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాయకుడు, ఫాసిస్టు వ్యతిరేక యోధుడు అయిన జార్జి డెమిట్రోవ్ నిర్వచించాడు. హిట్లర్ జర్మనీని పున: సైనికీకరించడం గురించి మొదట్లో పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం ఆందోళన పడలేదు. ఈ భూమ్మీద నుండి కమ్యూనిజాన్ని తుడిచిపెడతాను అన్న హిట్లర్ లక్ష్య ప్రకటనను విశ్వసించారు. వాళ్ళు కోరుకునేది కూడా అదే. నాడు బ్రిటన్ ప్రధానిగా ఉన్న విన్‌స్టన్ చర్చిల్ కమ్యూనిజం పట్ల తనకు ఉన్న తీవ్ర విద్వేషాన్ని ఎన్నడూ దాచిపెట్టుకోలేదు. కమ్యూనిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడని ఈ పెట్టుబడిదారీ దేశాలు గట్టిగా నమ్మాయి. ఈ గుడ్డి నమ్మకంతోనే హిట్లర్ యూరప్ దేశాల మీద యుద్ధానికి దిగినప్పుడు అతన్ని నిలవరించడానికి ప్రయత్నించలేదు. హిట్లర్ ఫాసిజాన్ని తిప్పికొట్టడానికి 'ఫ్రంట్' కడదాం రమ్మని స్టాలిన్ ప్రతిపాదించినపుడు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశాలు గట్టిగా తిరస్కరించాయి. హిట్లర్ తన సైన్యాన్ని ఫ్రాన్స్ మీదకు నడిపించి ఆ దేశాన్ని ఓడించి, బ్రిటన్‌ను బెదిరించిన తరువాత ఆ దేశాలు కళ్లు తెరిచాయి, హిట్లర్ ప్రమాదాన్ని గ్రహించాయి. అయినా 'ఫాసిజానికి వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం' అని స్టాలిన్ పదేపదే చేసిన ప్రతిపాదనలను నిర్లక్ష్యం చేశాయి. సోషలిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడన్న ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఆశలతోనే ఫాసిజంపై రెండవ దిక్కు నుంచి సాగించాల్సిన యుద్ధాన్ని అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు రెండేళ్లు ఆలస్యంగా మొదలుపెట్టాయి. ఇన్ని ఆటంకాల మధ్యన హిట్లర్ నాజీ సైన్యాన్ని ఎదుర్కొని, ఫాసిజాన్ని మట్టి కరిపించడంలో సోషలిస్టు రష్యా కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో 2 కోట్ల మంది రష్యన్లు అసువులు బాశారు. 30 లక్షల మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. దేశీయ పరిశ్రమలు, వ్యవసాయం ఘోరంగా దెబ్బతినిపోయాయి. ఇళ్లు, స్కూళ్లు, ఆసుపత్రులు తదితర మౌలిక వసతులు శిథిలాల గుట్టలుగా మారాయి. స్టాలిన్ గ్రాడ్, లెనిన్ గ్రాడ్, కురుస్క్ ప్రాంతాలలో జర్మన్ ఫాసిస్టు మూకలను ఎదుర్కొని తిప్పికొట్టడంలో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించారు. మాతృ దేశానికి చెందిన ప్రతి అంగుళం భూభాగాన్ని నిలబెట్టుకోవడానికి సోవియట్ సైన్యాలు భీకర పోరాటం సాగించాయి. రెడార్మీ సాధించిన ఈ విజయాలు చూశాక అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకు హిట్లర్‌ను ఓడించవచ్చున్న నమ్మకం కలిగింది. హిట్లర్ సైన్యాన్ని సోవియట్ భూభాగం నుంచి నిర్ణయాత్మకంగా, విజయవంతంగా వెనక్కి తిప్పికొట్టడం మొదలవడం చూసి అప్పుడు పై మూడు దేశాలు జర్మనీ మీద రెండవ దిక్కు నుంచి దాడులు మొదలుపెట్టాయి. సోవియట్ రెడార్మీ కేవలం తమ భూభాగం నుంచి నాజీ సైన్యాన్ని తిప్పికొట్టడంతో సరిపెట్టుకోకుండా కమ్యూనిస్టు అంతర్జాతీయ స్ఫూర్తితో జర్మనీ రాజధాని బెర్లిన్ వైపుగా దూసుకుపోతూ అంతకు ముందు హిట్లర్ పాదాక్రాంతం చేసుకున్న యూరప్ దేశాల భూభాగాలను ఒకటొకటిగా విముక్తం చేశాయి. ఈ క్రమంలో ఫాసిస్టు ఆక్రమిత దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలు వీరోచిత పాత్ర పోషించాయి. ఆయా దేశాల్లో ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలు పెంపొందించడానికి, గెరిల్లా దాడులు నిర్వహించడానికి కృషి చేశాయి. అత్యంత ధైర్య సాహసాలతో సాగిన ఈ కృషికి విస్తృతమైన మన్నన లభించింది. హిట్లర్ ఓటమి చవిచూశాక నాజీ సైన్యం ఆక్రమించుకున్న అనేక దేశాల్లోని ప్రజానీకం కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసుకొని తమ తమ దేశాలను సోషలిస్టు పంథా వైపు నడిపించే కృషి చేపట్టాయి. ఈ క్రమంలోనే అనేక తూర్పు యూరప్ దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా అవతరించాయి. ఫ్రాన్స్, స్పెయిన్ వంటి పశ్చిమ యూరప్ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు గణనీయమైన రాజకీయ శక్తిగా ఎదిగాయి. కమ్యూనిజం ప్రాభవాన్ని, సోషలిజం విస్తరణలను దృష్టిలో ఉంచుకుని బూర్జువావర్గం ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా యూరప్ పున:నిర్మాణానికి ఒక 'మాస్టర్ ప్లాన్' రూపొందించింది.

## అక్షిత ఎఫెక్ట్..

# స్పందించిన ఇరిగేషన్ రెవెన్యూ..

**కబంధ హస్తం లో కత్వచెరువు అంటూ అక్షిత జాతీయ దినపత్రికలో వార్త కథనానికి స్పందించిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**




కబ్జాలతో కుంచించుకుపోతున్న కత్వచెరువు.. కాపాడేదెవరు బడా నిర్మాణ సంస్థ ఎన్ ఓ సి పేరుతో కత్వచెరువు ఒక్క ఎకరం భూమికి ఎసరు .సమన్వయలోపమా.. సహకారమా..ఇరిగేషన్,రెవెన్యూ
ఇరిగేషన్.అధికారి మీడియా ఫోన్లు చేసిన ఫోన్లు ఎత్తరు అధికారుల
సమన్వయలోపంతో
అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు అక్షిత జాతీయ దినపత్రికలో వార్త కథనానికి ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించిన దుండిగల్ గండి మైసమ్మ మండల తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ డి. ఉదయ్ భాస్కర్.ఆదేశాలతో వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్ కు పరిశీలన చేసి చర్యలు చేపట్టాలని తెలిపారు కత్వ చెరువు సర్వేనెంబర్ 571 ఎఫ్ టి ఎల్ ఎకరం పైగా టిప్పర్లతో పోసిన మొరంని జెసిపితో. తొలగించారు.అనంతరం ఇరిగేషన్ డి.ఉదయ్ భాస్కర్.చెరువు లో ఎఫ్ టి ఎల్ కుంటల ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లో కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదు కఠిన చర్యలు తప్పవు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# ట్రైబల్ వెల్ఫేర్ ల్యాండ్.పెన్సినింగ్ ఏర్పాటుకు శ్రీకారం..

**ట్రైబల్ వెల్ఫేర్ ల్యాండ్ కు ఎసరు అంటూ అక్షిత జాతీయ దిన పత్రికలో గతంలో వరుస కథనాలు..**

**వరుస కథనాలకు స్పందించిన ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు**


**అడ్డుకునేందుకు ప్రయత్నించిన కబ్జాదారులు**

**పోలీస్ బందోబస్తునడుమ పెన్సినింగ్ ఏర్పాటు చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

రింగ్ రోడ్డు పుణ్యమాంటూ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడంతోప్రభుత్వ స్థలమైనా,ప్రజాప్రయోజన స్థలమైన కాలీజాగా కనిపిస్తే చాలు కబ్జాదారులు గద్దల్లా వాలిపోతున్నారు,దుండిగల్ మండల పరిధిలోని సర్వే నంబర్ 120/11 లోని 2 ఎకరాల 25 గుంటలు ప్రభుత్వ భూమిని 2016 జూలై 8న అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలకు కేటాయించింది,స్థానిక ప్రజాప్రతినిధులు 2018 లో భూమి పూజ చేశారు,కబ్జాదారులు అడ్డుకొని కోర్టును ఆశ్రయించడంతో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల నిర్మాణానికి బ్రేక్ పడింది,అప్పటి నుండి సదరు ల్యాండ్ వైపు ఎవరు కన్నెత్తి చూడలేదు,గత కొన్ని నెలల నుండి ఫేక్ కోర్టు ఆర్డర్ అడ్డంపెట్టుకొని కబ్జాదారులు కంటైనర్ల ఏర్పాటు తోపాటు,అక్రమనిర్మాణాలకు తెరలేపారు,ఈ క్రమంలో అక్షిత జాతీయ దిన పత్రికలో ట్రైబల్ వెల్ఫేర్ ల్యాండ్ కు ఎసరు అంటూ వరుస కథనాలు వెలువడడంతో స్పందించిన ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు ఎట్టికేలకు పెన్సినింగ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు,గురువారం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్ పర్యవేక్షణలో పెన్సినింగ్ ఏర్పాటు చేస్తుండగా కబ్జాదారులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఘర్షణ






వాతావరణం చోటుచేసుకుంది,పోలీస్ భారీ బందోబస్తు నడుమ పెన్సినింగ్ ఏర్పాటు పనులు జరుగుతున్నాయి.

**అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవు..జిల్లా వెల్ఫేర్ అధికారి.వినోద్**

దుండిగల్ మండల పరిధిలోని సర్వే నంబర్ 120/11లోని 2 ఎకరాల 25 గుంటల ప్రభుత్వ భూమిని 2016 లో ట్రైబల్ వెల్ఫేర్ అధికారుల అభ్యర్థన మేరకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలు ఏర్పాటుకు కేటాయించిందన్నారు,2018 లో వసతి గృహాల నిర్మాణానికి ప్రయత్నించగా కొందరు కబ్జాదారులు అడ్డుకున్నట్లు తెలిపారు,గురువారం పెన్సినింగ్ ఏర్పాటు చేస్తుండగా కబ్జాదారులు మరో మారు అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిపాడు,కోర్ట్ ఆర్డర్ అడ్డంపెట్టుకొని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు, ఉన్నతాధికారులను సంప్రదించి అవసరమైతే హైడ్రా కమీషనర్ కు నివేదిక పంపుతామన్నారు,సర్వే ఆధారంగా పెన్సినింగ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా మండల రెవెన్యూ అధికారుల నుండి సరైన సహకారం అందడంలేదన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఆలోచించాకే రిటైర్మెంట్‌పై నిర్ణయం

## టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీసెంట్?గా టెస్టు ఫార్మాట్?కు రిటైర్మెంచ్ ప్రకటించి ఫ్యాన్స్?కు షాకిచ్చాడు. సుదీర్ఘ ఫార్మాట్? నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం సింపుల్?గా ఇన్?స్టాగ్రామ్?లో ప్రకటించాడు. ఈ నేపథ్యంలో రోహిత్ తాజాగా ఓ యూట్యూబ్ పాడ్?కాస్ట్?లో పాల్గొన్నాడు. ఇందులో టెస్టు కెరీర్, ఫ్యూచర్ ప్లాన్స్ గురించి రోహిత్ పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నాడు. టెస్టు ఫార్మాట్ అద్భుతమైన ఆట అని రోహిత్ అన్నాడు. రెడ్ బాల్ క్రికెట్? ఆడడం తనకు ఫుల్ మజానిస్తుందని పేర్కొన్నాడు. 'టెస్టు క్రికెట్ అనేది ఛాలెంజింగ్ గేమ్. అదే అసలైన క్రికెట్. టెస్టు మ్యాచ్ గెలిచినప్పుడు వచ్చే కిక్కే వేరు. ఫుల్ మజా వస్తుంది. నా కెరీర్?లో 60-65 టెస్టులు ఆడి ఉంటా. అందులో ఎన్ని మ్యాచ్?ల్లో గెలిచానో అన్నింటినీ బాగా సెలబ్రేట్ చేసుకున్నాం' అని రోహిత్ అన్నాడు. ఈ పాడ్?కాస్ట్?లో 2023 వన్డే వరల్డ్?కప్ హార్ట్?బ్రేక్ గురించి చెప్పాడు. ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత దాదాపు 15 రోజులు ఒంటరిగా గడిపానని అన్నాడు. 'అసలు ఆ ఫైనల్ ఎలా ఓడిపోయామో అర్థం కాలేదు. నిరాశకు గురయ్యా. దీంతో విదేశాలకు వెళ్లిపోయా. 10-15 రోజులు ఎవ్వరినీ కలువలేదు. ఓటమిని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఆ వరల్డ్?కప్? కోసం ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్నాం. కానీ, అది మన చేతుల్లోంచి జారిపోయింది' అని వరల్డ్? కప్ ఓటమి గురించి చెప్పాడు. ఇదే పాడ్?కాస్ట్?లో ఫ్యూచర్ ప్లాన్? గురించి అడగ్గా హిట్?మ్యాన్ రిప్లై ఇచ్చాడు. 2023లో మిస్? అయిన టార్గెట్, 2027లో ఛేదించాలనుకుంటున్నావా? అని హోస్ట్ అడగ్గానే, రోహిత్ 'కచ్చితంగా' అంటూ జవాబిచ్చాడు. '2027 వన్డే వరల్డ్?కప్?లో ఆడాలని నా మనసులో ఉంది. 2023లో మిస్సైన ట్రోఫీ 2027లో సాధిస్తే నిజంగా బాగుంటుంది' అని రోహిత్ తన మనసులోని మాట బయటపెట్టాడు. రోహిత్ రిటైర్మెంట్?పై చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ స్పందించాడు. 'టెస్టులకు రిటైర్మెంట్ ఇవ్వాలనేది ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఫామ్ కోల్పోవడంతో గుడ్ బై చెప్పాడనే రూమర్లు కరెక్ట్ కాదు. తొందరపడి తప్పుకోలేదు. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని టీ20ల నుంచి వైదొలిగినట్లే, టెస్టుల నుంచి తప్పుకున్నాడు. వరల్డ్? టెస్టు ఛాంపియన్ గెలవాలని భావించాడు. కానీ, భారత్ ఫైనల్‌కు వెళ్లలేదు. ఇప్పుడు రోహిత్ టార్గెట్ వన్డే ప్రపంచకప్ 2027పైనే ఉంటుంది. అది గెలిచాక క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలని నేనూ కోరుకుంటున్నా' అని దినేశ్ వెల్లడించారు.



# క్లైమాక్స్‌కు చేరిన ఐపీఎల్ 2025 సీజన్

## నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫామ్

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ప్లేఆఫ్స్ రేస్ ఉత్కంఠభరితంగా మారింది. మే 8, 2025 నాటికి, కొన్ని జట్లు ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరికొన్ని జట్లు పోటీలో నిలిచేందుకు చివరి అవకాశాలను ఆశిస్తున్నాయి. క్రింద ప్రతి జట్టు యొక్క ప్రస్తుత స్థితి, ప్లేఆఫ్స్ అర్హత శాతం, మిగిలిన మ్యాచ్‌లు, అవసరమైన విజయాల వివరాలు ఉన్నాయి. ప్రస్థుతం 1వ స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 98.2% ఇక టాప్ 2 ఫినిష్: 73.6% గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్ (మే 11), లక్నో సూపర్ జెయింట్స్ (మే 14), %జం% చెన్నై సూపర్ కింగ్స్ (మే 18) న ఆడనుంది. కాగా ఈ మ్యాచుల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు సరిపోతుంది. 2 విజయాలు టాప్ 2 ఫినిష్ చేయవచ్చు. ప్రస్థుతం 2వ స్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేఆఫ్స్ అర్హత శాతం: 99.1% ఇక టాప్ 2 ఫినిష్: 69.0% గా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మిగిలిన మ్యాచ్‌లను లక్నో సూపర్ జెయింట్స్ (మే 9), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 13), కోల్కతా నైట్ రైడర్స్ (మే 17) న ఆడనుంది. కాగా ఈ మ్యాచ్ ల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 2 విజయాలు ఉంటే టాప్ 2 ఫినిష్‌ను దాదాపుగా నిర్ధారిస్తాయి. ప్రస్థుతం 3వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్లేఆఫ్స్ అర్హత శాతం: 88.0% ఇక టాప్ 2 ఫినిష్: 37.6% గా ఉంది. పంజాబ్ కింగ్స్ మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్ (మే 8), ముంబై ఇండియన్స్ (మే 11), రాజస్థాన్ రాయల్స్ (మే 16) న ఆడనుంది. పంజాబ్ కింగ్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తెంది. 1 విజయం బలమైన నెట్ రన్ రేట్ ఉంటే టాప్ 2 ఫినిష్‌కు సహాయపడుతుంది. ప్రస్థుతం 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 69.9% ఇక టాప్ 2 ఫినిష్: 13.3% గా ఉంది.

# కుప్పకూలిన పాక్ మార్కెట్లు

## ఆపరేషన్ సిందూర్ దెబ్బకు భీకర నష్టాలు

## పీఎస్ఎక్స్ 6,561 పాయింట్లు డౌన్

## మధ్యలో ట్రేడింగ్ నిలిపివేత

## చివర్లో కోలుకున్నా.. 3,521 పాయింట్లు పతనం

## పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టపుటేరులు పారాయి.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేసిన మెరుపుదాడులు.. దాయాది స్టాక్ మార్కెట్‌ను షేక్ చేశాయి.ఓ దశలో సూచీ ఏకంగా 6,561 పాయింట్లు పడిపోయింది. ట్రేడింగ్‌నూ ఆపేయాల్సి వచ్చింది. అయితేచివర్లో తేరుకున్నా.. అమ్మకాల ఒత్తిడి కారణంగా భారీ నష్టాలనే మూటగట్టుకున్నది.

**కరాచీ,**

పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (పీఎస్ఎక్స్) కుప్పకూలింది. ఇన్వెస్టర్ల సెల్లింగ్ ప్రెషర్.. అమాంతం ఇండెక్స్‌ను పడదోసింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి దాటాక భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడ్డాయి. ఆపరేషన్ 'సిందూర్' పేరిట జరిగిన ఈ అటాక్స్.. దాయాది దేశం స్టాక్ మార్కెట్‌నూ ప్రభావితం చేశాయి. ఈ క్రమంలోనే బుధవారం ట్రేడింగ్‌లో పీఎస్ఎక్స్ ఏకంగా 6,500 పాయింట్లకుపైగా నష్టాలను చవిచూసింది.

### ట్రేడింగ్‌కు విరామం..

భారత్ దెబ్బకు కాసేపు పీఎస్ఎక్స్‌లో ట్రేడింగ్‌నే ఆపేయాల్సి వచ్చిందంటే అక్కడి మదుపరులను ఆపరేషన్ 'సిందూర్' ఎంతలా భయపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. నిజానికి ఉదయం ఆరంభమే కేఎస్ఈ-100 సూచీ భీకర నష్టాల్లో కూరుకుపోయింది. మంగళవారం 1,13,568.51 వద్ద ముగిస్తే.. బుధవారం 1,07,296.64 దగ్గర మొదలైంది. ఇలా ఒకానొక దశలో 6,560.82 పాయింట్లు లేదా 5.78 శాతం కోల్పోయి 1,07,007.68 స్థాయికి దిగజారింది. దీంతో నష్ట నివారణలో భాగంగా వెంటనే ట్రేడింగ్‌కు విరామం ఇచ్చారు. ట్రేడింగ్ మళ్లీ మొదలైన తర్వాత కొద్దికొద్దిగా కోలుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికీ 3,521.50 పాయింట్లు లేదా 3.10 శాతం క్షీణించి 1,10,047.01 వద్ద ముగిసింది.

### రెండోసారి..


పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ చరిత్రలోనే ఇంట్రా-డేలో ఈ స్థాయి నష్టాలు వాటిల్లడం ఇది రెండోసారి. గత నెల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లను ప్రకటించినప్పుడు ఒకానొక దశలో పీఎస్ఎక్స్ 8,700 పాయింట్లు క్షీణించింది. తాజాగా 6,561 పాయింట్లు కోల్పోయింది. ఇదిలావుంటే భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే స్టాక్ మార్కెట్లు మరింత పతనం కావడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత మార్కెట్ నష్టాలను ఊహించామని, ఏకేడీ సెక్యూరిటీస్‌కు చెందిన ఫాతిమా బుచా చెప్పారు. ఇంకొద్ది రోజులు మదుపరులు ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారని, కాబట్టి ఒడిదొడుకు లకు వీలుందన్నారు.

### రంగంలోకి ఆర్థిక శాఖ

స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలకు గురవడంతో మదుపరులలో ధైర్యం నింపేందుకు పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనను విడుదల చేయాల్సి వచ్చింది. ఇందులో దేశ ఆర్థిక సుస్థిరతను కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పింది. ఆర్థిక మార్కెట్లలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకు ప్రభావవంతమైన నిర్ణయాలుంటాయని కూడా స్పష్టం చేసింది.

### లాభాల్లో భారతీయ మార్కెట్లు

సెన్సెక్స్ 106, నిఫ్టీ 35 పాయింట్లు అప్‌దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్న నేపథ్యంలో ఉదయం సూచీలు భారీ నష్టాలకు గురైనా.. ఆ తర్వాత కోలుకున్నాయి. ఈ క్రమంలోనే బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.71 పాయింట్లు లేదా 0.13 శాతం పెరిగి 80,746.78 వద్ద ముగిసింది. అయితే అంతకుముందు ఓ దశలో 79,937.48 స్థాయికి దిగజారిన సూచీ.. మరో దశలో 80,844.63 వద్దకు ఎగిసింది. నిజానికి ఉదయం ఆరంభంలోనే 692 పాయింట్లు పడిపోయింది. మదుపరులు ఒకింత భయాందోళనకు గురవడంతో అమ్మకాల ఒత్తిడి తలెత్తింది.ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 34.80 పాయింట్లు లేదా 0.14 శాతం అందుకుని 24,414.40 వద్ద నిలిచింది. ఒడిదొడుకుల నడుమ కనిష్ఠంగా 24,220కి, గరిష్ఠంగా 24,449.60కి వెళ్లింది. కాగా, ప్రైవేట్ బ్యాంకులు, టాటా మోటర్స్ తదితర ఆటో షేర్లు, రియల్టీ, మెటల్ రంగాల షేర్లూ నష్టాలను అధిగమించడంలో సూచీలకు సాయపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 1.36 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.16 శాతం చొప్పున పుంజుకున్నాయి. ఇక ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, చైనా, హాంకాంగ్ సూచీలూ లాభాల్లోనే ముగిశాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## స్టాక్ మార్కెట్లోకి మౌరిటెక్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రానికి చెందిన ఐటీ సొల్యుషన్స్ అండ్ సేవల సంస్థ మౌరిటెక్..స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. రూ.1,500 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. గతంలో సెబీకి దరఖాస్తు చేసుకున్న సంస్థ..ఆ తర్వాత విరమించుకున్నది. మళ్లీ తొమ్మిది నెలల తర్వాత ఈ నెల మొదట్లో సెబీకి దరఖాస్తు చేసుకున్నది. సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్‌పెక్టస్‌లో కొత్తగా షేర్లను విక్రయించడం ద్వారా రూ.250 కోట్లు, ప్రమోటర్లు, ఇతర వాటాదారుల వాటాను విక్రయించడం ద్వారా మరో రూ.1,250 కోట్లు సేకరించాలనుకుంటున్నంది. ప్రమోటర్లలో సుజాయ్ పతురు రూ.726.30 కోట్ల విలువైన షేర్లు, అనిల్ రెడ్డి యెర్రంరెడ్డి రూ.370.60 కోట్ల విలువైన షేర్లను, శ్రీనివాసు రాం సందకకు చెందిన రూ.153.10 కోట్ల విలువైన షేర్ల విక్రయించనున్నారు.



# ముగిసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు

**5 కేంద్రాలలో 1098 రైతుల నుంచి**

**69,532.40 క్వింటాల, రూ.16 కోట్ల 13లక్షల**

**15 వేల 168 విలువ గల ధాన్యం కొనుగోలు**

**ఎపిఎం బాషపాక చంద్రశేఖర్**



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిఆర్ డిఏ-సెర్ప్ ఐకేపి ధాన్యం కొనుగోలు కు యాసంగి సీజన్ లో మాడ్గులపల్లి మండలంలో ఏర్పాటు చేసిన 5 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను నేటితో ముసివేస్తున్నట్లుఎపిఎం బాష పాక చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో అయన మాట్లాడుతూ అరుగాల శ్రమించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని లక్ష్యంతో మండలంలోని గారకుంట పాలెం, గుర్రప్పగూడెం,ఆగా మోత్కూర్,చిరుమర్తి,పాముల పహడ్ గ్రామాలలో ఇకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన్నట్లు అయన తెలిపారు. ఈ కేంద్రాలలో 1098 మంది రైతుల దగ్గర నుండి నిబంధనలను పాటించి ప్రభుత్వం చెల్లించే కనీస మద్దతు ధర ప్రతి క్వింటాలు కి రూ.2,320 ధర కు 69,532.40 క్వింటాల ధాన్యం కొనుగోలు చేయగా ధాన్యం విలువ 16 కోట్ల 13 లక్షల 15 వేల 168 రూపాయలు అన్నారు బుధవారం నాటికీ 865 మంది రైతులకు చెందిన 56,155.60 క్వింటాల ధాన్యం బిల్లులను సమర్పించడం జరిగిందన్నారు. వీటి విలువ 13కోట్ల 02లక్షల 80వేల 992 రూపాయలు అని అయన తెలిపారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ 13,02,80,992 జమా చేయడం జరిగిందని,మిగిలిన రైతుల బిల్లులను ఒకటి రెండు రోజులలో సమర్పించి రైతుల ఖాతాలలో డబ్బులు జమా చేయడం జరుగుతుందన్నారు. ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముగించడం జరిగిందని అయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సహకరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ), మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, డిఆర్ డిఏ డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి లతో పాటు డిఎం సివిల్ సప్లైస్,డిసిఎస్ఓ,తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ తిరుమల స్వామి,మండల వ్యవసాయ శాఖ అధికారి శివరాం కుమార్, మిర్యాలగూడ సివిల్ సప్లై డి టి, ఐకేపి , మార్కెటింగ్ సిబ్బందికి మహిళాసంఘాల సభ్యులకు ఈ సందర్భంగా అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాడపల్లి శివాలయంలో హైకోర్టు జిపి, ఎజిపిల ప్రత్యేక పూజలు





**దామరచర్ల, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండలంలో ప్రసిద్ధిగాంచిన సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్యశ్వరస్వామి దేవాలయంలో గురువారం హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ మంగీలాల్ నాయక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ శైలజ, అవినాష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణ -మూసి నదుల సంగమ క్షేత్రంలో వెలిసిన మహిమాన్విత దేవాలయాల గురించి తెలుసుకొని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి తరుణ్ శాస్త్రి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారిని బి. జ్యోతి ఉన్నారు.

## వాహనదారులకు చేర్యాల సీఐ శ్రీను కౌన్సిలింగ్

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల సర్కిల్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా, మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ వచ్చిన 35 మంది వాహనదారులకు, గురువారం చేర్యాల సిఐ ఎల్ శ్రీను మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనం నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, చేర్యాల ప్రొబిషనర్ ఎస్ఐ సమత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగుతో లాభాలు బాగు

**ఎకరాకు రూ.1.25 లక్షల ఆదాయం**

**అంతర్ పంటలతో అదనంగా 40-50 వేల ఆదాయం**

**డ్రిప్ పై రాయితీ, నిర్వహణ ఖర్చు చెల్లింపు**

**జిల్లా మేనేజర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆయిల్ ఫార్మ్ సాగు లాభాల పంట పండిస్తుందని, అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుం దని అన్నారు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి. దామరచర్ల మండల కేంద్రంలో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై పతంజలి ఫుడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ యొక్కప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి రైతులకు వివరించారు. పామ్ ఆయిల్ పంట రైతు ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచే పంట అన్నారు, ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ.1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 40-50 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా, 2.5 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణ లోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహ కాలను అందిస్తోందని అందులో ముఖ్యంగా బిందు సేద్యంకై సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, బిసిలకు 90 శాతం , ఓసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరా లకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితినిప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటితో పాటు మొక్కల కొనుగోలుపై కూడా ప్రభుత్వం సబ్సిడీనీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోందన్నారు. రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని ఆయన సూచించారు. ఏరియా ఆఫీసర్ సుధాకర్ ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ రామేశ్వర్, రాజా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు శ్రీను,జీడయ్య, మొయినొద్దీన్ తమ అనుభవా లను పంచుకున్నారు. గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసర పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. ఈ సమావేశంతో గ్రామ రైతుల్లో మంచి స్పందన వచ్చిందని ఆయన తెలిపారు.

# అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక

**109 దేశాల నుంచి కంటెస్టెన్‌ల రాక**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ ఈనెల 10 నుండి 31 వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి కంటెస్టెంట్స్ నగరానికి చేరుకున్నారు. అయితే, ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. శుక్రవారం లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు-, అథెన్నా క్రాస్బీ (అమెరికా), ఎమ్మా మోరిసన్ (కెనడా), వాలేరియా కాన్యావో (వెనిజులా) వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు- గ్వాడలూప్, గిబ్రాల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామాజిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీ-దారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పోటీ-ల్లో పాల్గొనే పోటీ-దారులు దాదాపు నెల రోజులపాటు- తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించనున్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న హైదరాబాద్ లోని హై-టె-క్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీ-లను వరుసగా రెండేళ్ల పాటు- భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.

# హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి జన్మదినం సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హైదరాబాద్‌లోని వారి ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి పుష్పగుచ్ఛం అందజేస్తూ, ఆయనకు దీర్ఘాయుష్షుతో కూడిన ఆరోగ్యవంతమైన, విజయవంతమైన జీవితాన్ని కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొంటూ, ఆయన నాయకత్వం తరం కోసం ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అనంతరం జనగామ నియోజకవర్గ బీసీ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు...



# ఆయుర్వేదం మన సంప్రదాయ వైద్యం...

**అజయ్ మిశ్రా రిటైర్డ్ ఐఏఎస్**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



నల్లగండ్లలో ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స, మందుల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా అన్నారు. నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందు ఆయుర్వేద హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన ప్రాచీన వైద్య చికిత్సలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద హాస్పిటల్ ను అందరికీ అందుబాటులో ఉండేలా నల్లగండ్లలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స, దీని ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. ఎంతోకాలంగా ఆయుర్వేద చికిత్స విధానాలను అనుసరిస్తున్నానని, తద్వారా 35 ఏళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వానికి సేవలందించానన్నారు. మానసిక, శారీరక రుగ్మతలతో పాటు దీర్ఘకాలిక రోగాలకు సైతం మెరుగైన వైద్య చికిత్సలో ఆయుర్వేదంలో అందుబాటులో ఉన్నాయని వైద్యులు ప్రదీప్ నోరి అన్నారు. ఈ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పవన్ మల్లాడి, కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్ అల్లం, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు భూమి పాలు

**మంగాపురం- కల్వలపాలెం మధ్య పగిలిన పైప్ లైన్**

**4 రోజులైన పట్టించుకోని అధికారులు**

**గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి**

**అక్షిత న్యూస్, వేములపల్లి :**

ఇంటింటికి ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని నల్లాల ద్వారా అందించాలనే సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారిపోతుంది. దీంతో వేసవి కాలంలో గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. వేములపల్లి మండలం మంగాపురం, మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామాల మధ్య మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి 4 రోజులైనప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో విలువైన మిషన్ భగీరథ శుద్ధిచేసిన నీరు వృధాఅవుతూ భూమి పాలుఅవుతుంది. మండుతున్న ఎండలకు ప్రజల గొంతులు ఎండి పోతుండగా త్రాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంత జరుగుతున్న ఎవరు కన్నెత్తి కూడా చూడకపోవడంఅధికారులనిర్లక్ష్యానికి అద్ధంపడుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి పగిలిన మిషన్ భగీరథ పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టి నీటి వృధాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# రాజమౌళి సినిమా తర్వాత?

ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో నటిస్తున్నారు అగ్ర హీరో మహేష్‌బాబు. రెండు షెడ్యూల్స్ పూర్తి చేసిన చిత్రబృందం ఇటీవలే కొంచెం బ్రేక్ తీసుకుంది. జూన్‌లో మరో షెడ్యూల్‌ను మొదలుపెడతారని సమాచారం. ఇదిలావుండగా రాజమౌళి సినిమా అనంతరం మహేష్‌బాబు ప్రాజెక్ట్ ఏమిటి? ఏ దర్శకుడికి ఛాన్స్ ఇవ్వబోతున్నారు? అనే విషయాలు ఆసక్తికరంగా మారాయి. తాజా సమాచారం ప్రకారం 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మహేష్‌బాబు సినిమా చేస్తారని సమాచారం. మహేష్‌బాబు 'వన్' సినిమాకు బుచ్చిబాబు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అప్పటి నుంచే ఇద్దరికి సాన్నిహిత్యం ఉంది. 'ఉప్పెన' రిలీజ్ తర్వాత బుచ్చిబాబు వర్క్‌ని బాగా నచ్చడంతో 'మంచి కథ సిద్ధం చేసుకో. సినిమా చేద్దాం' అని మాటిచ్చారట మహేష్‌బాబు. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో 'పెద్ది' చిత్రాన్ని చేస్తున్నాడు బుచ్చిబాబు. ఇది పూర్తయిన వెంటనే మహేష్‌బాబుతో సినిమా చేసే అవకాశం ఉందంటున్నారు. రాజమౌళి-మహేష్‌బాబు సినిమా పూర్తవడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందని, ఆలోగా బుచ్చిబాబు స్క్రిప్ట్‌తో సిద్ధంగా ఉంటారని ఫిల్మ్‌నగర్ టాక్. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రం వచ్చే ఏడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# అమెరికాలో 'కన్నప్ప' ప్రచారం

మంచు విష్ణు టైటిల్ రోల్‌ని పోషిస్తున్న భక్తిరస ప్రధాన చిత్రం 'కన్నప్ప'. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకుడు. ఈ చిత్రంలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. జూన్ 27న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నెల 8న అమెరికా న్యూజెర్సీలో ఈ సినిమా ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు మంచు విష్ణు. ఆ తర్వాత డల్లాస్, టెక్సాస్, శాన్‌ఫ్రాన్సిస్కోల్లో అభిమానులను కలుసుకొని ప్రచార కార్యక్రమాల్ని నిర్వహిస్తారు. ఓవర్సీస్‌లో కూడా భారీ స్థాయిలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే భక్తిరస కావ్యమిదని, పాటలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని చిత్రబృందం పేర్కొంది. మంచు మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# యథార్థ సంఘటనలతో '23'

"మల్లేశం' చిత్రంతో నా కెరీర్‌కు కొత్త ఊపిరినిచ్చారు దర్శకుడు రాజ్. ఆ కృతజ్ఞతతోనే ఈ వేడుకకు వచ్చాను. '23' చాలా గొప్ప కథ. ఇతర ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉండటం వల్ల ఈ సినిమా చేయడం కుదరలేదు. చరిత్రకు సంబంధించిన ప్రశ్నల్ని అడగడం చాలా అవసరం. అది ఈ సినిమా ద్వారా సాధ్యమైంది' అన్నారు ప్రియదర్శి. మంగళవారం జరిగిన '23' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి ప్రియదర్శి, గీత రచయిత చంద్రబోస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నెల 16న '23' విడుదలకానుంది. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబోస్..సృజనాత్మకతకు పెద్దపీట వేసే దర్శకుడు రాజ్ అని కొనియాడారు. థియేటర్‌లోనే చూడాల్సిన చిత్రమిదని, యథార్థ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.





# సందేశంతో 'సీఎం పెళ్లాం'

ఇంద్రజ, అజయ్ జంటగా నటించిన చిత్రం 'సీఎం పెళ్లాం'. రమణారెడ్డి దర్శకత్వంలో బీఆర్‌కే నిర్మించారు. ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశంలో దర్శకుడు రమణారెడ్డి మాట్లాడుతూ 'ఎలక్షన్లు రాగానే ఎమ్మెల్యేగా పోటీ చేసే వ్యక్తి మాత్రమే కాకుండా ఆయన సతీమణి కూడా ఓట్లు అడగడం చూస్తుంటాం. కానీ గెలిచిన తర్వాత ఎంత మంది మళ్లీ వచ్చి ఓటర్లను కలుస్తున్నారు? అనే ప్రశ్నను ఈ సినిమా ద్వారా అడుగుతున్నాం. రాజకీయ నేపథ్యంలో సందేశాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించాం. అలాగే పవర్‌లో ఉన్నవారు బూతులు మాట్లాడితే అధికారం నుంచి తొలగించాలనే చట్టం ఉండాలనే అంశాన్ని కూడా సినిమాలో చర్చించాం. వినోదప్రధానంగా సాగుతూనే చక్కటి సందేశం ఉంటుంది' అన్నారు. గొప్ప సందేశంలో ఉన్న సినిమాలో నటించడం ఆనందంగా ఉందని అజయ్ తెలిపారు. ప్రజల్లో మార్పు రావాలని ఆశించి ఈ సినిమా తీశామని నిర్మాత రామకృష్ణ అన్నారు.

# ముచ్చటగా మూడోసారి?

సినీరంగంలో కొన్ని కాంబినేషన్‌లకు తిరుగులేని క్రేజ్ ఉంటుంది. అలాంటి వాటిలో విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ఒకటి. వీరిద్దరు కలిసి నటించిన 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాలు మంచి విజయాల్ని సాధించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సక్సెస్‌ఫుల్ జోడీ మరోమారు వెండితెరపై సందడి చేయబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' చిత్రంలో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా అనంతరం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ పీరియాడిక్ చిత్రంలో నటించనున్నారు విజయ్ దేవరకొండ. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ఈ చిత్రంలో కథానాయికగా రష్మిక మందన్నను ఖరారు చేసినట్లు వార్తలొస్తున్నాయి. కథానాయిక అన్వేషణలో చాలా మంది పేర్లను పరిశీలించిన చిత్రబృందం చివరకు రష్మిక మందన్న వైపు మొగ్గుచూపారని చెబుతున్నారు. ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో 'గర్ల్‌ఫ్రెండ్', హిందీలో 'తమా' చిత్రాల్లో నటిస్తున్నది.



# తాగు నీటి సమస్యకు పరిష్కారం

### చెర్వుపల్లి బిసికాలనీలో త్రాగు నీటి సమస్య


### పరిష్కరించిన వద్దే సైదిరెడ్డి



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :**

మాడ్గులపల్లి మండలం చెర్వు పల్లి గ్రామంలోని బీసీకాలనీ లో గత కొన్ని రోజులనుంచి త్రాగునీరు రాక ప్రజలుఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని కాలనీ వాసులు మండల కాంగ్రెస్ నాయకులు వద్దే సైదిరెడ్డి దృష్టికి తీసుకోని వెళ్లారు. స్పందించిన వద్దే సైదిరెడ్డి గురువారం కాలనీలో పైపులైన్ ఏర్పాటు పనులను కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగాబిసికాలనీవాసులు మాట్లాడుతూ త్రాగునీటి సమస్యను తెలుసుకొని తక్షణమే పరిష్కార మార్గం చూపి త్రాగునీటి సమస్యను తీర్చిన మండల కాంగ్రెస్ నాయకులు వద్దే సైది రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు పాక్ ఫైటర్ జెట్లను కూల్చివేసిన భారత సైన్యం



**అక్షిత న్యూస్,**

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సత్వారీ, సాంబా, ఆర్ఎస్ పురా, అర్నియా సెక్టార్లలో పాక్ క్షిపణి దాడులకు పాల్పడింది.. అయితే పాక్ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది మిస్సైల్స్‌ను విరోచితంగా కూల్చివేసింది. అలాగే రాజస్థాన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని కూడా కూల్చివేసింది.ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల ప్రజలను సైరన్లతో భారత సైన్యం అప్రమత్తం చేసింది. ప్రజలంతా తమ నివాసాల్లోనే ఉండాలని భారత సైన్యం హెచ్చరించింది. అఖ్నూర్, కిశ్వార్, సాంబా సెక్టార్లలో అధికారులు పూర్తిగా విద్యుత్ సరఫరా నిలివేశారు. అలాగే ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. బ్లాక్ అవుట్ పాటిస్తున్నారు.

# భారత్ దెబ్బ.. జైషే చీఫ్ సోదరుడు, ఐసీ-814 హైజాక్ సూత్రధారి అబ్దుల్ రవూఫ్ మృతి

**పహల్గాం అక్షిత ప్రతినిధి :**

ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది దేశం పాక్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన ఈ దాడులతో జైషే మహ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్ )కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికే అజార్ కుటుంబం మొత్తం హతమైన విషయం తెలిసిందే. తాజాగా ఆయన సోదరుడు, ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సైతం ప్రాణాలు కోల్పోయారు. భారత్ దాడుల్లో బహవల్‌పూర్ )లోని జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు, నలుగురు సహాయకులు ప్రాణాలు కోల్పోయారు. జైషే చీఫ్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిసింది. భారత్ జరిపిన దాడిలో తన కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయినట్లు మసూదే స్వయంగా వెల్లడించారు. తాజాగా అతడి సోదరుడు రవూఫ్ అస్గర్ కూడా మరణించారు.



# కన్నెత్తి చూడాలంటే వణుకు పుట్టాలి

### భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే

### దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం

### ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా ర్యాలీలో సీఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు- పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం.





ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు- మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.----

-------

# జమ్ము టార్గెట్‌గా పాకిస్థాన్ డ్రోన్ దాడులు

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

భారత్ - పాక్ మధ్య యుద్ధం ఈ రాత్రి(గురువారం) మరింత తీవ్రతరమైంది. జమ్ము టార్గెట్ గా యాంటీ మిస్సైల్ సిస్టమ్‌కి దొరక్కుండా పాకిస్థాన్ డ్రోన్లు ప్రయోగించింది. అయితే, భారత్.. యాంటీ డ్రోన్ సిస్టమ్‌తో పాక్ డ్రోన్లు కూల్చివేసింది. అటు, పంజాబ్ అమృత్‌సర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మరో వైపు పాకిస్థాన్ మీద దాడి చేసేందుకు జమ్ము ఎయిర్‌పోర్ట్ నుంచి ఫైటర్ జెట్స్ బయల్దేరాయి. పాకిస్థాన్ పఠాన్‌కోట్ ఎయిర్ బేస్‌ను టార్గెట్ చేసింది. అటు, జమ్ముకశ్మీర్‌లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు భారత్ గట్టి ఎదురుదెబ్బ కొట్టింది. పాక్ ఫైటర్ జెట్‌ని భారత బలగాలు కూల్చేశాయి. మరో రెండు యుద్ధ విమానాలను సైతం భారత సైన్యం కూల్చివేసింది. జమ్ము వర్సిటీ దగ్గర రెండు పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయి. పాక్ దాడులను సమర్ధవంతంగా తిప్పికొట్టామని భారత ఆర్మీ ప్రకటిం చింది. అటు, రాజస్థాన్ జైసల్మేర్‌లో పాక్ డ్రోన్లను భారత సైన్యం కూల్చివేసింది. సాంబా సెక్టార్‌లో పాక్ దాడులకు తెగబడ్డంతో పాకిస్థాన్ దాడులను భారత బలగాలు తిప్పికొడుతున్నాయి.





Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

గ్రామీణ వైద్యులే ఫ్రంట్ లైన్ వారియర్స్



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 9 మే 2025 పేజీలు : 8


# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

-ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి

-వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

వార్త 2లో





## జూన్ వారం లోపు పనులను పూర్తి చేయాలి...!

వార్త 8లో



## ఘనంగా రాష్ట్ర మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

వార్త 8లో

## వున్నం భారతమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం /అక్షిత బ్యూరో :
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కేశవాపురం గ్రామం నందు వున్నం భారతమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్స ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం పిఎసిఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు పిఎసిఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు మంచా నాయక్ పిండిప్రోలు గ్రామ శాఖ అధ్యక్షుడు పరికపల్లి శేఖర్ నాయకులు తాతా రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలి

కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడకు అందుబాటులోకి తేవడం అభినందనీయం

మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి.....

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి



వార్త 2లో



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పి ఎస్ ఆర్

వార్త 8లో

# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి

### -డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

### -ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి

### -వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిహ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర రాజనర్సింహ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్ సత్తుపల్లి వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య శాఖ పని తీరును జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పిహెచ్సి సబ్ సెంటర్లు బస్తీ దవాఖానాలు ఆసుపత్రి భవనాలు కూలిపోయే స్థితిలో ఉన్న పిహెచ్సి సబ్ సెంటర్ల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు.సబ్ సెంటర్ నుంచి పిహెచ్సిల కు ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే దాని ప్రకారం అంబులెన్స్ లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్సిడి సెంటర్ లను మంజూరు చేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం ఆసుపత్రి ఓపి ఐపి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ రిసెప్షన్ ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎంఆర్ఐ ఉండాలని అన్నారు.ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్ కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్ అంతర్గత రోడ్డు కాంపౌండ్ వాల్ స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వైద్య కళాశాల విద్యార్థిని విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందిగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్ అంతర్గత రోడ్లు 2 బస్సులు రెండు 108 సర్వీసులు 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ. (ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు.

ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు. పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు.నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ బయోమెట్రిక్ అటెండెన్స్ బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ పద్మశ్రీ రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలి

### కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయం

### మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి..... మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ




సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రతి విభాగానికి అనుభావాజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు మాజీ కౌన్సిలర్స్ గంధం యాదగిరి షాబుద్దీన్ కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి పరిధిలో చేపట్టాల్సిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.. వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హైదరాబాద్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇంచార్జ్ మంత్రుల నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తోందని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. గురువారం రోజు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మరియు విద్యుత్ దీపాల నిర్వహణ కొత్త లైట్ ల ఏర్పాటు పై ముఖంగా హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు పనులపై సమీక్ష నిర్వహించారు.పనులను వేగవంతం చేయడం,సకాలంలో పూర్తి చేయడం,వీధి దీపాల సమస్యలను పరిష్కరించడం వంటి కీలక అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు.గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ మరియు స్టాండింగ్ కమిటీ దృష్టికి ఈ విషయాలను చర్చించాలని కూడా ప్రణాళిక వేస్తున్నట్లు ఆయన చెప్పారు. మా కాంగ్రెస్ కేడర్ మరియు బృందం కొనసాగుతున్న పనులను పర్యవేక్షిస్తూ,నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి పని చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ గౌడ్,ఎలక్ట్రికల్ ఎస్సీ శ్రీమతి మమతా తదితరులు ఉన్నారు..

# తాగునీటి ఇబ్బందులు రావద్దు...!

## సమస్య తెలియగానే స్పందించాలి...!!

## నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే చర్యలు తప్పవు...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యలు రావద్దని... ప్రతీ ఇంటికి తాగునీటి సరఫర సజావుగా జరగాలని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మండలాల వారీగా వివిధ శాఖల అధికారులు తాగునీటి సరఫరా పైన ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకున్నారని... యాక్షన్ ప్లాన్ గురించి.. గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రివ్యూ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. .జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా... సంబంధిత శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా...ఎలాంటి తాగునీటి వనరులు ఉన్నాయి... అందులో నీటి నిల్వలు ఎంత మేరకు ఉన్నాయి... వేసవి కాలం అంతా అవి సరిపోతాయా... ఒకవేళ సరిపోక పోతే... తీసుకోవాలిసిన ప్రత్యామ్నాయ చర్యల గురించి ఇరిగేషన్, పంచాయ తీరాజ్ మున్సిపాలిటీ అధికారులతో క్షుణ్ణం గా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా మోటార్, పైప్ లు రిపేర్ లు వస్తే... తన దృష్టి కి తీసుక వచ్చి... మరమ్మత్తు పనులను చేపించాలన్నారు. పలానా దగ్గర తాగునీటి సమస్య ఏర్పడింది అని తెలియగానే... వెంటనే సంబంధిత శాఖ అధికారి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి.. ఆ సమస్య ను తీర్చి ప్రజలకు తాగు నీటి ని అందించాలన్నారు. ఈ విషయం లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశం లో పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





# మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఇంచార్జిల నియామకం..





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గా ఉన్న మొహ్మద్ అసిఫ్ బాబా, సెక్రటరీలుగా ఉన్న ఎల్. ప్రేమ్ కుమార్, మన్నే నరేందర్ ముదిరాజ్ లను మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి లు గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఎన్.నాగేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తమ సేవలను గుర్తించి తమకు ఈ భాధ్యతలు అప్పగించిన%శీ%దుకు ఆనందం వ్యక్తి%శీ% చేస్తూ తమ శక్తి మేరకు పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# ఎస్సై ఎస్.కె హామీద్ ను కలిసిన: మండల బిజెపి అధ్యక్షులు బంగారు మహేష్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున జనగామ జిల్లా బచ్చన్నపేట మండల బిజెపి అధ్యక్షులు బంగారు మహేష్... స్థానిక ఎస్సై హమీద్ ని, నూతనంగా వచ్చినటువంటి ట్రైని ఎస్ఐ గోవర్ధన్ ని కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కక్కెర్ల గణేష్, మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పస్తం ఆంజనేయులు, రాంబాబు పాల్గొన్నారు.

## జోష్ ఇంటర్నేషనల్ ఫీలింగ్ ఫెస్టివల్ అవార్డు గెలుచుకున్న కిషోర్ కుమార్.



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి: జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డును జిల్లా కేంద్రానికి చెందిన ఏఎస్ఐ పల్లె కిషోర్ కుమార్ అందుకున్నారు. గురువారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్లో ఆ సంస్థ చైర్మన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తగరం సంతోష్ చేతుల మీదుగా జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డును కిషోర్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ తబలా విద్వాంసుడిగా సంగీత కళాకారుడిగా సామాజిక కార్యకర్తగా చేసిన సేవలకు ఈ అవార్డు రావడం జరిగింది అన్నారు. అవార్డులతో బాధ్యతలు మరింతగా పెరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పల్లె కిషోర్ కుమార్ ని పలువురు ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

**-డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**-వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు**

**-11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం**

**-90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు**

**-రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం, మంత్రులు దామోదర రాజనర్సింహ తుమ్మల పొంగులేటి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వర రావు హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్ సత్తుపల్లి వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024- 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని డైట్ చార్జీలు 40 శాతం కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. 22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు.



సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డీప్యూటి సీఎం తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని ఖమ్మం జిల్లాలో కూడా 6 పిహెచ్సి లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ ఖమ్మం కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రివల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు.ఎన్సిడి రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందని దీనిని అరికట్టెందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు. పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు.రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని నేడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్ టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి ఖమ్మం నగర మేయర్ నీరజ డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా జెడ్పి సిఇఓ దీక్షా రైనా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్ కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు కళలు కూడా కీలకమే...!

## వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి...!!

## కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందుతాయి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థులు చదువుతో పాటు వివిధ కళల్లో కూడా రాణించేందుకు వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. యంగ్ ఇండియా వేసవి శిబిరాలను గురువారం గణేష్ వాడ లోని ప్రాథమికొన్నత పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను, సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో "యంగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరాల"ను నిర్వహించ తలపెట్టిందని..అందుకనుగుణంగా ఈ రోజు నుండి జిల్లాలో 72 ఉన్నత,9 ప్రాథమికోన్నత పాఠశాలల్లో,15 కేజీవీబీ ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విద్యార్థులు.. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా వివిధ అంశాల్లో శిక్షణనివ్వన ున్నారన్నారు. రోజు 3 గం.లు%ా%15 రోజుల శిక్షణ 6 నుంచి 17 ఏళ్ల లోపు ఉన్న బాల బాలికలకు ఈ రోజు నుండి 25 తేదీ వరకు 15 రోజులపాటు ఉదయం 8 గం.ల నుంచి 11 గం.ల వరకు శిక్షణ అందించనున్నారని...ఎంపిక చేసిన పాఠశాల ఆవాస ప్రాంతంలోని అందరు పిల్లలు, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరాల్లో చేరి తర్ఫీదు పొందవచ్చున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సీనియర్జిఉపాధ్యాయుడు ప్రతి రోజు ఈ శిబిరాలను దగ్గరుండి పర్యవేక్షిస్తారన్నారు. వివిధ అంశాలపై శిక్షణ పిల్లల ఆసక్తికనుగుణంగా కుట్లు,అల్లికలు, ఇండోర్ గేమ్స్,బొమ్మలు





తయారు చేయడం,చిత్ర లేఖనం, డ్యాన్స్,సంగీతం, డ్రమ్స్ వాయించడం,పాటలు పాడడం, ఏకపాత్రాభినయం, మిమిక్రీ,స్కిట్స్,మైమ్, యాంకరింగ్ , స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ గణితం, మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం,కథలు చెప్పడం,రాయడం,చేతిరాత అభివృ ద్ధి పరుచుకోవడం,వ్యక్తిత్వ వికాసం, సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేయడం,సామాజిక సేవ,తెలంగాణ సాంప్రదాయ కళల పై శిక్షణ ఇవ్వనున్నరని .. చివరి రోజు పోటీలు నిర్వహించి.. గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందిస్తామన్నారు. శిక్షణ కి హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్ కూడా ఇస్తారన్నారు. గ్రామాల్లో స్థానికంగా ఉన్న వనరుల దృష్ట్యా ఆయా అంశాలను ఎంపిక చేస్తారన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తోందని.. అర్హులైన బాలబాలికలు ఈ శిబిరాలకు హాజరయ్యి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులో జీవన నైపుణ్యాల పెంపుదల, సొంతంగా ఆలోచించడం,బృంద పనులను అలవాటు చేయడం, అంతర్గత నైపుణ్యా లను వెలికి తీయడం, స్వేచ్ఛ అభ్యసన ప్రక్రి యల్లో పాల్గొనడం, ఆరోగ్యకర జీవనం సాగించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిం చడం,ప్రకృతిని ఆస్వాదించడం, ఉత్పాదకతపై అవగాహన పెంచడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ భోజన్న, ఎమ్. ఈ. ఓ పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు గాంధీ..

**- ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని పి ఏ సి. చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ అన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలిపారు. ఈ నెల 16 నుంచి 25 వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో మెట్రో బుక్ ఫెయిర్ జరగనున్నదనీ అన్నారు. హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని గాంధీ అన్నారు. మియాపూర్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : బూతుకూరి వెంకటరెడ్డి.



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

దేశానికి స్వాతంత్రం తీసుకవచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి అన్నారు.జై బాపు,జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం,తెల్లబెల్లి, గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని సమర్థిస్తూ అంబేద్కర్ ను ప్రపంచ మేధావుగా కీర్తిస్తుంటే బిజెపి మాత్రం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర పండుతుందని విమర్శించారు.భారత రాజ్యాంగంలో పొందపరచిన విధులు హక్కుల గురించి, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్నా శ్రీనివాస్,వేపూరి సుధీర్,పాతకొట్ల నాగేశ్వరరావు,నూకపంగు వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి సైదులు, మిట్ట గనుపుల మోష,నూకపంగు సతీష్, గోపాలదాసు గోవిందు,లంజపల్లి వీరబాబు,సోమగాని రవి, రామిని విజయ వర్ధన్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు,కాంపాటి ఉపేందర్,మొలుగూరి నరసింహారావు,బడేటి నరేష్, కొల్లు వీరయ్య, నలమాద వీరబాబు,నెమ్మాది స్వామి,చేకూరి నాగరాజు,రణబోతు రామిరెడ్డి,గుజ్జా అంజి,ఈదా శ్రీనివాసరెడ్డి,నెలమర్రి శ్యామ్,మారిశెట్టి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, మండలం మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను ఎల్లవేళలా వెన్నంటి చూసుకుంటా.. ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్లో జరిగిన కమలాయపల్లి మాజీ సర్పంచ్ ఓరుగంటి అంజయ్య కుమారుని పెళ్లి వేడుకలకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై వజువరులను ఆశీర్వదించినారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా చేర్యాల పట్టణ మరియు కొమురవెల్లి మండల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలను ఎల్లవేళలా వెన్నంటి ఉండి చూసుకుంటానని, చేర్యాల పట్టణంలో క్లస్టర్ ఇంచార్జిలుగా, ఎన్నుకోవాలని అలాగే గ్రామాలలో రాబోయే ఎన్నికల్లో గ్రామ సర్పంచ్లను తిరిగి ప్రతి కార్యకర్త ముందుండి గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ ఉల్లం పల్లి కరుణాకర్, మాజీ జెడ్పిటిసి సిద్ధప్ప, రైతుబంధు జిల్లా నాయకులు అంకు గారి శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, పట్టణ కార్యదర్శి బుర గోని తిరుపతి గౌడ్, పట్టణ మహిళ అధ్యక్షురాలు తాడెం రంజిత కృష్ణమూర్తి , మహిళా అధ్యక్షురాలు మీసా పార్వతి సత్యనారాయణ, నాయకులు తలారి కిషన్, జింకల పర్వతాలు, గర్నపల్లి రామ్, అరిగే కనకయ్య, బి రెడ్డి ఇన్నారెడ్డి , పచ్చి మడ్ల మానస గౌడ్, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# జెమిలి ఎన్నికలతో దేశ ప్రజలకు మేలు వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిజెపి సిద్ధాంతం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగరంలోని, రంగశాయిపేటలోగల 42 వ డివిజన్ లో వన్ నేషన్- వన్ ఎలెక్షన్ ( జమిలి ఎనికలు) పై ప్రభావ షీలా వ్యక్తుల తో నాయకులు వన్ నేషన్ వన్ ఎలెక్షన్ జిల్లా కో కన్వీనర శేర్ల. అనిల్ కుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం. హరిశంకర్ మాట్లాడుతూ "ఒక దేశం, ఒకే ఎన్నికలు" అనేది భారతదేశ ఎన్నికల వ్యవస్థలో ప్రతిపాదిత సంస్కరణ. లోక్‌సభ పార్లమెంటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనేది ఆలోచన. అంటే దేశవ్యాప్తంగా అన్ని ఎన్నికలు ఏడాది పొడవునా జరగకుండా ఒకే సమయంలో జరుగుతాయనితగ్గిన ఎన్నికల అలసట తోతక్కువ ఎన్నికలు, పాలన రోజువారీ జీవితంలో తక్కువ తరచుగా అంతరాయాలు ఉంటాయని పెరిగిన సామర్థ్యం ఏకకాలంలో ఎన్నికలు ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించగలవు, ఖర్చులు రవాణా సవాళ్లను తగ్గించగలవు.మెరుగైన పాలన సమలేఖనం చేయడం ద్వారాఎన్నికల చక్రాలు, ప్రభుత్వాలు శాశ్వత ప్రచార విధానంలో కాకుండా పాలనపై ఎక్కువ దృష్టి పెట్టవచ్చని అన్నారు . దేశ స్వాతంత్ర్యం అనంతరం 3 పర్యాయాలు జమిలీ ఎన్నికలు జరిగినప్పటికీ.ఇందిరా గాంధీ స్వార్థ రాజకీయాల వల్ల, ఆ పద్దతికి స్వస్తి చెప్పాల్సి వచ్చిందని దీని వల్ల ప్రజాధనం ఎంతో వృధా అవుతుందని దేశంలోనైనా - రాష్ట్రాలలోనైనా ఎన్నికలు అభివృద్ధికి ఆటంకంలా మారకూడదనే ఉద్దేశంతో దేశంలో మళ్ళీ జమిలీ ఎన్నికల పద్ధతికి త్వరలో బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని, ఈ బిల్లుకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్,రిటైర్డ్ ఉద్యోగులు సంఘం రంగశాయిపేట బీ యూనిట్ అధ్యక్షులు పాకాల.



చంద్రశేఖర్ రావు,గోధుమల. కొమురయ్య విద్యావేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనలో జిల్లాని ముందుంచాలి...!


## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హల్ లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పని తీరు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రతి సామాజిక



ఆరోగ్య కేంద్రములో ప్రసూతి సేవలతో పాటు డెలివరీ లు నెలకు 50 కి తగ్గకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15 కి తగ్గకుండా డెలివరీ లు చేయాలని సూచించారు.అలాగే గర్భిణి స్త్రీ కి సంబందించి రిజిస్ట్రేషన్ నుండి మొదలు కొని ప్రసూతి అయ్యేవరకు సేవాలోపం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తర్వాత గర్భిణీ ప్రసూతి సేవల్లో ఎలాంటి సేవాలోపం జరుగకుండా అవసరమైతే పై ఆసుపత్రులకు సమయాభావం లేకుండా తొందరగా పంపించాలన్నారు. జిల్లాలో మాతృ మరణాలను సున్నా కు తీసుకురావాలని సూచించారు. ప్రతి సబ్ సెంటర్ లో రోజుకి 50 కి తగ్గకుండా ఓ పి సేవలు నిర్వహించాలని.. అలాగే సబ్ సెంటర్ స్థాయిలో రిజిస్టర్ లు, రికార్డు లు పూర్తిగా నవీకరించాలని అలాగే అన్ని రిజిస్టర్ లలో అన్ని వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్ సి డి సేవల వివరాలు తప్పులు లేకుండా ప్రతి విషయం పూర్తిగా రికార్డు చేయాలన్నారు . టిబి పై ప్రత్యేక శ్రద్ధ తీస్కుంటూ సబ్ సెంటర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి టిబి నోటిఫికేషన్ పెంచాలని వైద్యాదికారులకు సూచించారు.జిల్లాలో అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న కంటి పరీక్షలను జూన్ 15 నాటికి పూర్తీ చేయాలనీ ఆర్ బి ఎస్ కే టీం లకు సూచించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి టి. హబ్ కి పంపే రక్త నమూనాలను కనీసం 25 కి తగ్గకుండా టి. హబ్ కి పంపాలన్నారు. ఈ ఎండా కాలములో వడ దెబ్బ కి సంబందించిన అవగాహన కార్యక్రమాలు, తగిన ఆరోగ్య సలహాలు, తగినన్ని %ూ=ూ% పాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. చివరిగా... ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించి ప్రజలకు వైద్య సేవలు అందించడం లో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. లేని పక్షం లో అట్టి ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశములో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, జిల్లా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కో ఆర్డినేటర్ డా.వీరంజనేయులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.డి.రవీందర్ గౌడ్, డా.స్వర్ణ కూమారి, డా.సుదీర్, డా.అశోక్ కుమార్, డా.కమల్ హసన్, సామాజిక ఆరోగ్య కేంద్రాల సూపరింటెండెంట్ లు, స్పెషలిస్ట్ వైద్యులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

యువత మాదక ద్రవ్యాల మాయలో పడకుండ బంగారు భవిష్యత్ కి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్తి అభియాన్ క్రింద అవగాహన కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా... మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన మీద గ్రామస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, అటెండర్స్, మహిళా ఉద్యోగినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ... మహిళలందరూ గ్రామాలలో పురుషులు, యువతీ యువకులు మత్తుమందుకు, ఆల్కహాల్ కి, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండే విధంగా అవగాహన కలిగించాలన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించాలన్నారు. మన జిల్లా..మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏర్పడేందుకు అందరూ కృషి చేయాలన్నారు.

అనంతరం..కంచి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ ఎన్జీవో ఆధ్వర్యంలో..అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా... జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అటెండర్స్ కి, ఆశా కార్యకర్తలకి, పారిశుద్ధ్య కార్మికులకి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి మహిళ కుటుంబంలో, సమాజంలో కీలక పాత్రను పోషిస్తుందన్నారు. ప్రతీ అమ్మ.. తన పిల్లలని అభివృద్ధి




పథంలో నడిపిస్తుందని.. మా అమ్మగారు కూడా నన్ను అలాగే పెంచడం వలన ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నానని...ఈ సందర్బంగా కలెక్టర్ వారి అమ్మ గొప్పదనాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రతి మహిళ ఉన్నతమైన విలువలను కలిగి ఉంటారని.. వారి పిల్లలను క్రమశిక్షణతో, శ్రద్ధతో పెంచుతారన్నారు. అమ్మ సేవలను వెలకట్టలేమని..అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేశారు . ఈ కార్యక్రమం లో డి డబ్ల్యు ఓ ఫ్లోరెన్స్, డి ఆర్ డి ఓ వసంత, డిపిఓ స్వరూప, తిరుమల బ్యాంక్ చైర్మన్, కంచి వెల్ఫేర్ సొసైటీ పరమేశ్వరి శర్మ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టులు అమర్చిన బాంబులు పేలి గ్రహౌండ్స్ జవాన్లు మృతి

**వరంగల్,అక్షిత బ్యూరో:**

బుదవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం తడపాల గుట్టలపై మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబులు పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతిచెందారు. వారి మృతదేహాలను వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించిన గ్రేహౌండ్స్ సిబ్బంది మృతి చెందిన ముగ్గురు శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ జవాన్లుగా గుర్తించారు. ఇదే ఘటనలో హనుమకొండ మండల పైడిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎస్ఐ రణధీర్ తీవ్ర గాయాల పాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. వరంగల్ కు చేరుకున్న డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర మరికొద్ది సేపట్లో ఎంజీఎం మార్చరీలో మృతదేహాలను సందర్శించనున్నారు. ఇప్పటికే ఎంజీఎం మార్చురి వద్దకు మృతుల కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పోలీస బలగాలు చేరుకున్నాయి.ప్రస్తుతం ఈ ప్రాంతంలో భారీ బందోబస్తుతో



పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ ఘటన తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అడవిలో చోటు చేసుకోవడంతో సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గాయపడిన పోలీసులను హెలికాప్టర్ ద్వారా ఆసుపత్రులకు తరలించారు.

# పక్కాగా కేంద్రాల నిర్వహణ...!

## కొనుగోలు ప్రక్రియ వేగవంతం...!!

## అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తం గా ఉండాలి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా... సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ మండలం పెద్దపహాడ్, గోపరాజు పల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ..తేమ శతం వచ్చిన ధాన్యన్ని ఆలస్యం కాకుండా వెనువెంటనే తూకం వేయించి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు, రైతుల ఖాతా వివరాలను ఎలాంటి ఆలస్యం కాకుండ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి



ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్ కు అనుకూలంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.





# ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు కృతజ్ఞతలు

## -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శీలారపు దామోదర రాజనర్సింహ ఖమ్మం నియోజకవర్గంలో మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో హెలిప్యాడ్ వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ బోకే అందించి స్వాగతం పలికారు.ఖమ్మం నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల శంకుస్థాపనకు విచ్చేసిన శంకుస్థాపన చేసిన దామోదర్ రాజనరసింహ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ అనుబంధ సంఘాల దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ రాజ్ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయా ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ మైనారిటీ సంఘం నాయకులు ఇంతియాజ్ దండోరా నాయకులు వెంకయ్య వంశీ గురవయ్య వెంకన్న సురేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకి మీ సేవ ద్వారా దరఖాస్తులు.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....**

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ ప్రభుత్వం భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన భూ/భారతి భూమిలో హక్కుల రికార్డు చట్టం 2025 ను రూపొ%శీ%దించటం జరిగిందని చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ సహాయం కోసం జిల్లాలో లైసెన్స్ సర్వేయర్‌లకు శిక్షణ ఇవ్వడానికి లైసెన్స్ సర్వేయర్ ల నుండి దరఖాస్తులను మీ సేవ ద్వారా తేది:5-మే -2025 నుండి 17-మే -2025 వరకు ఆహ్వానించటంజరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇచ్చిన తదుపరి జిల్లాల్లో లైసెన్స్ సర్వేయర్లుగానియమించబడుతుందని కలెక్టర్ తెలిపారు.లైసెన్స్ సర్వేయర్లకి 26.మే. .2025 నుండి 26..జూలై.2025 వరకు 50 పని దినాలు ఇవ్వటం జరుగుతుందని, సర్వేయర్లు17- మే -2025 తేది లోపున మీసేవ సెంటర్ ద్వార ధరఖాస్తు చెసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జూన్ వారం లోపు పనులను పూర్తి చేయాలి...!

## పనుల విషయంలో ఆలస్యం వహించొద్దు...!!

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జూన్ వారం లోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారంజనగామ పట్టణంలోని 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సుధా సుగాణాకర్ రాజుతో కలిసి ఆయన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. పనుల విషయంలో ఆలస్యం వహించొద్దన్నారు. ప్రతి వారం వచ్చి పనులను పరిశీలిస్తానని అధికారులకు సూచించారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రోడ్డు రవాణా సంస్థ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా, గురువారం చేర్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగిన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేయుచున్న నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగారావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి ఖాజా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుగల దుర్గయ్య, ఒగ్గు మల్లేశం, బుట్టి యాదగిరి, పరశురాములు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పి ఎన్ ఆర్

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటీలోని తిరుమలగిరి , అనంతారం గ్రామాలకు చెందిన పలువురికి తుంగతుర్తి నియోజకవర్గం అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి పిఎన్ఆర్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ ఆదేశాలతో తాను తిరుమలగిరి మున్సిపాలిటీ చెందిన బైరబోయిన కొమరమ్మకు 40 వేలుఅలాగే అనంతారం గ్రామానికి చెందిన కారుపోతుల శ్వేతకు 22 వేల రూపాయల చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ఆదుకునేందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ను ఏర్పాటు చేశారని అన్నారు. ఎమ్మెల్యేసారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు నియోజకవర్గంలో తాగు, సాగు నీరుతో పాటు రోడ్లు సిసి రోడ్లు చెక్ డ్యాముల ను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కిరణ్ గౌడ్, సాయి ఉమేష్, నవీన్, బాబు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులే ఫ్రంట్ లైన్ వారియర్స్

**-ఏ మహమ్మారి వచ్చిన ముందుగా ఎదుర్కొనేది గ్రామీణ వైద్యులే**

**-కోవిడ్ వైరస్ వ్యాప్తి నిర్మూలనలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకం**

**-గ్రామీణ మైనారిటీ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపచేస్తా**

**-ఆర్పివి సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి**

**-22న ఖమ్మం టీటీడీసీ లో జరిగే జిల్లా సభ సక్సెస్ కు కృషి చేయండి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఐక్యతకు నిదర్శనమే మైనార్టీ గ్రామీణ వైద్యులు అని వారి సమస్యల పరిష్కార%శీ%లో తమ రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ముందుంటుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.గ్రామీణ వైద్యులు ప్రతి గ్రామంలో ప్రజల ఆరోగ్యాలను తొలి దశలోనే కాపాడడంలోనూ ప్రాథమిక చికిత్స అందించడంలోనూఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలుస్తున్నారని అందుకే వారు మానవ రూపంలో వున్న భగవత్ స్వరూపులని ఆయన ఉద్ఘాటించారు.గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో గ్రామీణ మైనార్టీ వైద్యుల సంఘం సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కోవిడ్ మహమ్మారి విజృంభించిన దశలో తమ ప్రాణాలకు తెగించి.కోవిడ్ వైరస్ బారిన పడిన బాధితులకు జాగ్రత్తలు సూచనలిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమాచారాన్ని చేరవేస్తూ వైరస్ వ్యాప్తి నిర్మూలనలో గ్రామీణ వైద్యులు ఆనాడు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలిచారని ఆయన అన్నారు.గ్రామాలలో గ్రామీణ వైద్యులు రోగులకు చికిత్స అందించి ఉండకపోతే అనేక ప్రమాదాలు సంభవించేవని ప్రతి పేషెంట్ కు ప్రథమ చికిత్స అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర కీలకంగా ఉందన్నారు.గ్రామీణ వైద్యులు అందరు సమిష్టి ఆలోచనలతో ముందుకు వెళ్లినప్పుడే సంఘం బలోపేతం అవుతుందని ఆయన అభివర్ణించారు.రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.గ్రామీణ వైద్యులు తమ వ్యక్తి గత స్వప్రయోజనాల కోసం ప్రభుత్వం నుంచి ఏమీ ఆశించడం లేదని తమకు సముచిత ప్రాధాన్యత ఆత్మ గౌరవాన్ని పెంపొందింపచేసే గుర్తింపును కోరుకుంటున్నారని ఆ గుర్తింపు రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చి తీరాలని అందుకు అనుగుణంగా తమ సంస్థ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన కృషి చేస్తానని గ్రామీణ వైద్యులకు హామీ ఇచ్చారు.అనంతరం గ్రామీణ మైనారిటీ వైద్యుల సంఘం నేతలు రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ బాల భాస్కర్ రెడ్డి లను వారు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ (నేరడ)జిల్లా అధ్యక్షులు షేక్ హసన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా జిల్లా మాజీ అధ్యక్షుడు నజీరుద్దీన్జిల్లా కోశాధికారి బాబుమియా జిల్లా ఉపాధ్యక్షులు ఖాసిం చాంద్ పాషా జిల్లా జాయింట్ సెక్రటరీ ఆషా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి సాంకేతికతతో లెక్కలు సులభంగా చేయొచ్చు.. సి.ఎల్.జీ.నాథ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ నాలుగవ రోజు లో భాగం గా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ఆహ్వానం మేరకు అర్ బి ఐ రిటైర్డ్ ఉద్యోగి సీఎల్.జి.నాథ్ పాఠశాల కు విచ్చేసి ప్రార్ధన లో పాల్గొని గణితం పట్ల ఆసక్తి, అభిరుచి, సులభమైన పద్ధతి లో గణితం నేర్పడానికి అనువుగా క్విక్కెర్ లెర్నింగ్ అనే సమూహం తో తను పరిశోధించిన గణిత భావనలు పిల్లలకు నేర్పించారు. ఎక్కాలు లేకుండా కేవలం 100 అంకెలతో 9 లోపు సంఖ్య ల గుణాకార భావన, విథౌట్ బారోయింగ్, సబ్స్ట్రాక్షన్, 1వ తరగతి విద్యార్థుల కు కేవలం ఐదు అంకెలతో 1,2,3,4,5 కూడిక లను నేర్పే విధానం అవగాహన పరిచి పిల్లల చే చేయించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జర్నలిస్ట్ నర్సింలు తన పిల్లల తో, పోలీస్ కానిస్టేబుల్ నర్సింలు కుమార్తె తో పాల్గొని ప్రభుత్వ పాఠశాల గొప్పతనం గురించి సమ్మర్ క్యాంప్ నడిచే విధానం పట్ల ఆనందిస్తూ ప్రోత్సహిస్తూ అభినందించి పిల్లలకు మంచి సూచనలు చేశారు.

